ప్రజాశక్తి
మంగళవారం 13 జూన్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అమిత్ షా వ్యాఖ్యలు... రాజకీయ ప్రకంపనలు

దీటుగా ప్రతిస్పందించిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర రాజకీయాల్లో మరీ ముఖ్యంగా వైసిపిలో అమిత్ షా విశాఖ బహిరంగ సభ రాజకీయ వేడి రేపింది. తొమ్మిదేళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనపై బిజెపి జాతీయ నేత, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా ఆదివారం రాత్రి విశాఖలో పాల్గొన్న సభలో చేసిన ప్రసంగం రాష్ట్ర వైసిపి నేతల్లో ప్రకంపనలకు దారితీసింది. సహజంగానే ప్రతిపక్ష టిడిపిలో కాస్త జోష్ నింపే సభగానే చెప్పొచ్చు. వైసిపి మంత్రులు అమర్‌నాథ్, నాయకులు సహా ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరకూ షా వ్యాఖ్యలపై తాజాగా ప్రతిస్పందిస్తున్నారు. రాష్ట్ర సమస్యల అజెండాగా బిజెపిపై ఎదురుదాడికి దిగడం విశేషం. బిజెపి పాలకులు ఏ రాష్ట్రం వెళ్లినా అక్కడ ప్రజల్లో అభూతకల్పనలు సృష్టించడం, అవాస్తవాలపై ఉన్మాదాన్ని రేకెత్తించే 'కాశ్మీర్ మనదా? కాదా?..భారత్ మాతాకి జై' వంటి వ్యాఖ్యలతో పబ్బం గడుపుకోవాలని చూడడం తెలిసిందే. తెలంగాణ, కర్నాటక, బీహార్, మహారాష్ట్ర ఇలా ఎక్కడకెళ్లి సభలు సమావేశాలూ నిర్వహించినా తమ అధినేత మోడీపై ప్రశంసల జల్లు, అక్కడ అధికార పార్టీలపై ఆరోపణల బాణాలు సంధించడమూ షరామామూలే!.. తాజాగా విశాఖ వేదికైంది. షా నేరుగా జగన్ ప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు గుప్పించడంతో ఎపి మంత్రులంతా 'రాష్ట్రంలో విభజన హామీలు, విశాఖపట్నం సమస్యలైన రైల్వే జోన్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్, సుజల స్రవంతి ప్రాజెక్టుల పరిష్కారంలో కేంద్ర వైఫల్యాలపై రాష్ట్రంలో ఎజెండా చేసేందుకు చర్చరేగేలాగ వ్యూహంతో ఇప్పుడు కదులుతుండడం విశేషం. రాష్ట్రానికి అసలు రాజధాని లేదంటూ బాధపడేవారంతా విశాఖ కేంద్రంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలతో 'పొలిటికల్ కేపిటల్'గా విశాఖ అవతరించిందా? అన్న సందేహం కూడా రావాలన్నట్టుగా వ్యవహారాలు సాగుతున్నాయి.

రెండు కాదు...వంద నాల్కల ధోరణి!..

ఒకసారి రెండుసార్లు మాటలు మారిస్తే రెండు నాల్కల ధోరణి అనొచ్చు.. కానీ బిజెపిది వంద నాల్కల ధోరణి అన్నా సరిపోదు. ఎపిలో అభివృద్ధిపై కొంతమంది కేంద్ర మంత్రులు ఓ వైపు కితాబిస్తూనే ఉన్నారు. అమిత్ షా కూడా విశాఖలో కేంద్రం ఎపి అభివృద్ధికి సాయం అందిస్తుందని చెబుతూనే ఇక్కడ అవినీతి జరుగుతోందంటూ మరో మాటగా చెప్పారు. కేంద్ర నిఘా సంస్థలు తమ చేతుల్లో ఉండి అవినీతిని అరికట్టలేరా? అన్న చర్చ సభికుల్లో సాగింది. 'దేశం ఎదుర్కొనే నిరుద్యోగం, పేదరికం, ఎపి అభివృద్ధికి సంబంధించిన విషయాలేవీ ప్రస్తావించకుండానే చౌకబారు ఆరోపణలకు దిగడం స్పష్టంగా కనిపించింది. వాల్తేరు రైల్వే డివిజన్‌ను ఎత్తేసిన ఘనత బిజెపిదే. ఇస్తానన్న రైల్వే జోన్‌కూ 9ఏళ్లయినా వీరి పాలనలో అతీగతి లేదు. భోగాపురం ఎయిర్‌పోర్టు ఎప్పటికి పూర్తవుతుందో అంచనా కూడా లేని బిజెపి నేతలు వీటన్నిటినీ కలిపి ఎపి అభివృద్ధికి కేంద్రం సహకారం అందిస్తుందని, నిధులూ ఇస్తుందని చెబుతూనే ఓ వైపు అవినీతి పెరిగిపోయిందంటూ ఆరోపణలు గుప్పించడం చూస్తే కాషాయ నేతల అడ్డగోలుతనానికి పరాకాష్ట.

ఎపి సమస్యలను పక్కదారిపట్టించే వ్యూహమే!

దేశానికే గర్వకారణమైన, సముద్ర తీరంలో ఉండే ఏకైక

మిగతా 2లో..

విద్యార్థులందరికీ అందని జెవికె కిట్లు

- అరకొరగా పాఠ్యపుస్తకాలు
- జిల్లాకు చేరని బ్యాగులు
- తొలిరోజు హాజరు అంతంత మాత్రమే
- సమస్యలతో పాఠశాలలు పున:ప్రారంభం
- పూర్తికాని ఉపాధ్యాయుల బదిలీలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పాఠశాలలు సమస్యలతో సోమవారం పున:ప్రారంభమయ్యాయి. జగనన్న విద్యా కానుక (జెవికె) కిట్లు విద్యార్థులందరికీ మొదటిరోజున అందిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినా అత్యధిక మందికి ఇవ్వలేదు. బదిలీలు 11 నాటికి పూర్తిచేసి 12న కేటాయించిన పాఠశాలల్లో ఉపాధ్యాయులు హాజరుకావాల్సివుందని విద్యాశాఖాధికారులు చెప్పినా ఆ పనీ పూర్తిచేయలేదు. విద్యా సంవత్సరం ఆరంభమే ఆటంకాలు, గందరగోళంతో ప్రారంభమైంది. కొన్ని పాఠశాలల్లో బదిలీ అయిన ఉపాధ్యాయుల ఖాళీ స్థానం చూపించకపోగా, మరికొన్ని పాఠశాలల్లో ఎక్కువ ఖాళీలను విద్యాశాఖ చూపించింది. జిల్లాలో అనేక మండలాల్లో జెవికె కిట్లు పంపిణీ చేయలేదు. ఎమ్మెల్యేలు తమ చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేయించాలని పట్టుబట్టడంతో చేసేదిలేక విద్యాశాఖాధికారులు పంపిణీచేసే సాహసం చేయలేకపోయారు. దీంతో పుస్తకాలతో ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థులు ఒట్టి చేతులతో వెళ్లిపోయారు.

జెవికె కిట్లలో ప్రధానమైన పాఠ్యపుస్తకాలు సరిపడారాలేదు. ఏ తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలు ఎన్నిరాలేదని చెప్పడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. జిల్లాలోని 24 మండలాల్లో వివిధ ప్రభుత్వ యాజమాన్యాల కిందవున్న 1473 పాఠశాలల్లోని 1,23,971 మంది విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బెల్టులు, నోట్‌పుస్తకాలు రాలేదని తెలిసింది. జిల్లాకు ఒక్క స్కూల్ బ్యాగ్ కూడా

మిగతా 2లో..

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

వార్త 3లో..

ఘనంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి జన్మదిన వేడుకలు

వార్త 4లో..

తగ్గుతున్న చెరుకు సాగు

వార్త 5లో..

స్టీల్‌ప్లాంట్ ఆస్తుల అమ్మకం నిలిపివేయాలి

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి-విశాఖపట్నం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంటుకు హెచ్‌బి కాలనీ, ఆటోనగర్ పెదగంట్యాడ ప్రాంతాల్లో ఉన్న భూములను, ఆస్తులను అమ్మాలన్న నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. ఆస్తులను అమ్మి ప్లాంటును తాత్కాలికంగా నడిపించాలన్న ఆలోచన రోగమొకటైతే వైద్యం వేరొకటి చేసేదిగా ఉందని విమర్శించారు. స్టీల్‌ప్లాంటుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సొంతగనులు కేటాయించి, వర్కింగ్ క్యాపిటల్ ఇచ్చి, రైల్వేరేక్స్‌కు ఆటంకం లేకుండా చేస్తే ఏ ఆస్తులు అమ్మకుండానే ప్లాంటు లాభాల బాటపడుతుందని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి కేంద్రం ఇచ్చినది కేవలం రూ.4890 కోట్లు కానీ! స్టీల్‌ప్లాంటు నాటి నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వానికి పన్నులు, డివిడెంట్లు రూపంలో ఆదాయం సమకూర్చినది రూ.50 వేల కోట్లు అని వివరించారు. ప్రస్తుతం ప్లాంటుకు కావాల్సింది రూ.20వేల కోట్లు అని, ఈ మొత్తాన్ని సున్నావడ్డీకి కేంద్రం మంజూరు చేస్తే చాలు, ఏ ఆస్తులు అమ్మనవసరం లేదని పేర్కొన్నారు. దేశంలో ప్రభుత్వరంగం భిలాయి, రూర్కెలా, బొకారో, దుర్గాపూర్ స్టీల్‌ప్లాంటుకు సొంతగనులు కేంద్రం కేటాయించిందని, చివరకు ప్రయివేటు స్టీల్‌ప్లాంట్లు, టాటాస్టీల్, జిందాల్, బ్రాహ్మణీ స్టీల్, గాలి జనార్ధనరెడ్డికి కూడా సొంతగనులు కేటాయించారని తెలిపారు. కానీ వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం కేటాయించడం లేదని పేర్కొన్నారు. దీని వల్ల ప్రతి టన్ను స్టీల్ ఉత్పత్తికి వైజాగ్ స్టీల్ అదనంగా రూ.2వేల పైన ఖర్చు చేయాల్సివస్తోందని

మిగతా 2లో..

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

- జిల్లాలో మొత్తం 87,413 మందికి లబ్ధి

- విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున

ప్రజాశక్తి-భీమునిపట్నం : నాలుగో విడత జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమం భీమిలి మండలం, చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అతిథులతో కలిసి పంపిణీ చేశారు. జగనన్న ఆణిముత్యాలులో భాగంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమోంటో, నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విద్యాకానుక ద్వారా మూడు జతల ఏక రూప దుస్తులు, ఒక స్కూలు బ్యాగు, ఒక జత బూట్లు , రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, బైలింగ్విల్ పాఠ్య పుస్తకాలు (ఇంగ్లీష్/తెలుగు), వర్కు బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ తదితర తొమ్మిది రకాల వస్తువులను విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 87,413 మంది విద్యార్థులకు ఈ కిట్లను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయులు ద్వారా పిల్లలకు త్వరతిగతిన పంపిణీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేక దృష్టి పెట్టి గోరుముద్ద పథకం కింద మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకో వారం రోజుల పాటు హీట్ వేవ్ కారణంగా వేడి గాలులు

విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు అందిస్తున్న కలెక్టర్, డిఇఒ తదితరులు

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

అమిత్ షా వ్యాఖ్యలు.. రాజకీయ ప్రకంపనలు...

ఉక్కు కర్మాగారంపై ఒక్కమాట కూడా మాట్లాడకుండా అమిత్ షా జారుకున్నారు. తాను ఏం చెప్పాలనుకున్నారో (ఢిల్లీ నుంచి వచ్చిన పేపర్‌ను బట్టి) సభా వేదికపై చెప్పి వెళ్లిపోయారు. ఇదంతా పక్కా వ్యూహం ప్రకారమే జరిగిందన్నది రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సభా ప్రాంగణంలో అమిత్ షా ప్రసంగం అనంతరం రసవత్తర చర్చలు ఆ పార్టీ నేతల మధ్యనే నడిచాయి. 'సభా వేదికపై ఇచ్చిన సంకేతాలన్నీ 2024 ఎన్నికల వరకూ ఉంటాయన్న గ్యారెంటీ లేదంటూ ఈ చర్చలో సారాంశంగా కనిపించింది. రాజకీయంగా ఎపిలో 20 ఎంపీ సీట్లు బిజెపి కోరుకుంటున్న నేపథ్యంలో రాజకీయ విమర్శలు చేశారన్న చర్చ జరుగుతోంది. లేదంటే వ్యూహాత్మకంగా టిడిపి, జనసేనను లోపాయికారిగా బిజెపికి దగ్గర చేసుకునే క్రమానికి విశాఖ సభలో బీజాలు వేశారా? అన్నది చర్చ సాగుతోంది. ఇటీవలే టిడిపి అధినేత చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి (ఆయన్ను కలవాల్సిన అవసరం లేకపోయినను) అమిత్ షాను ప్రసన్నం చేసుకుని వచ్చాక రాజకీయం మారిందా? అన్న చర్చ సాగుతోంది. ఏదిఏమైనా ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన వంటివి ఎపి, విశాఖకు చెందిన పెండింగ్ ప్రాజెక్టుల సమస్యలపైనా, నిధులపైనా సరైన రీతిలో పోరాడనందున కేంద్ర కాషాయ నేతలు డబుల్ గేమ్..త్రిబుల్ గేమ్స్ ఆడుతూ రాష్ట్రాన్ని వ్యూహాత్మకంగా తమ అధీనంలో పెట్టుకున్నారన్నది స్పష్టమవుతోంది.

విద్యార్థులందరికీ అందని జెవికె కిట్లు

చేరలేదు. పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్ నియోజకవర్గ కేంద్రమైన అనకాపల్లి మండలంలో జెవికె కిట్లు పంపిణీజరగలేదు. ఆయన నాతవరం మండలంలో కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని తన నియోజకవర్గ విద్యార్థులకు కిట్లు పంపిణీ వాయిదావేశారు. ఇదే మండలంలో సిహెచ్ఎన్ అగ్రహారంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఎనిమిదేళ్లు పూర్తిచేసుకున్న బయోలాజికల్ సైన్సు స్కూల్ అసిస్టెంట్ ఎం.మంజులత నగరంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. మంజులత స్థానం బదిలీలో ఖాళీ చూపించకపోవడంతో ఆ స్థానంలోకి ఉపాధ్యాయులెవరూ బదిలీపై రాలేదు. దీంతో బదిలీ స్థానానికి ఆమెను పంపించకుండా సబ్జెక్టు టీచర్ రాలేదని ఆమెను రిలీవ్ చేయలేదు. ఈ తరహా సమస్యలు అనేక పాఠశాలల్లో ఉన్నాయి. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఎస్‌జిటి బదిలీలు సోమవారం సాయంత్రం 7 గంటల వరకు జరగలేదు. 11 నాటికి బదిలీ స్థానం జనరేట్‌కావాల్సివుంది. అయినా బదిలీలు జనరేట్‌కాకపోవడంతో ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారు. నర్సీపట్నం మండలంలో 5,375 మంది విద్యార్థులకు 928 మంది, యలమంచిలి మండలంలో 3,653 మంది విద్యార్థులకు 593 మంది, అనకాపల్లి మండలంలో 8,123 మంది విద్యార్థులకు 4061 మంది, పాయకరావుపేట మండలంలో 6,901 మంది విద్యార్థులకు 1200 మందిహాజరయ్యారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో మిగిలిన మండలాల్లో విద్యార్థుల హాజరు దాదాపు ఇలానేవుంది. ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ మంగళవారం నాటికి పూర్తవుతుందని విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ ప్రజాశక్తికి తెలిపారు.

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

ఎక్కువగా ఉంటాయి కనుక పిల్లలను బయట తిరగకుండా జాగ్రత్తలు వహించాలని ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కు కమిషన్ మెంబర్ జి.సీతారాం, డిఇఒ చంద్రకళ, సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, విద్యా శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఆస్తుల అమ్మకం నిలిపివేయాలి

వివరించారు. వైజాగ్ స్టీల్‌కు సొంతగనులిస్తే సంస్థ లాభాల్లో పరిగెత్తుతుందని తెలిపారు.

వైజాగ్ స్టీల్‌ప్లాంటు విస్తరణకు కేంద్రం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని, సంస్థ తన సొంత వనరులు, రుణాలు ద్వారా రూ.18వేల కోట్లు సమీకరించుకొని 3.2 మిలియన్ మెట్రిక్ టన్నులు నుంచి 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులకు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకుందని తెలిపారు. కానీ పూర్తిస్థాయిలో ఉత్పత్తి జరగనివ్వకుండా కేంద్రం అడ్డుకుంటోందని, కావాలనే నష్టాల్లోకి నెడుతోందని విమర్శించారు. ఏదో విధంగా ప్లాంటును, విలువైన భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర ఆపడంలేదని పేర్కొన్నారు. విశాఖ గడ్డపై ఆదివారం కాలుమోపిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశాఖ ఉక్కుపై ప్రస్తావించికపోవడం ఈ కుట్రలో భాగమేనని విమర్శించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంటు, భూములు ప్రజల ఆస్తి అని, వీటిని కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. ప్లాంట్‌కు తక్షణమే రూ.20వేల కోట్లు వడ్డీలేని రుణం, సొంత గనులు కేటాయించాలని, ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడవనివ్వాలని, రైల్వేరేక్స్‌కు ఆటంకాలు ఆపాలని, 8500మంది నిర్వాసితులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ప్లాంట్ రక్షణకు కార్మికులు, ప్రజలు పోరాడుతున్నారని, రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు చిత్తశుద్ధితో కేంద్రంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్లాంటును రక్షించాలని, లేకుంటే మోడీ ప్రభుత్వానికి, బిజెపికి మద్దతిచ్చేవారికి ప్రజలు తగినశాస్తి చేయక తప్పదని హెచ్చరించారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం : వెంకట శేషమ్మ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దామని సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ పిలుపునిచ్చారు. ఆర్‌కె.బీచ్‌లోని కాళీమాత ఆలయంలో ఎదురుగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాలలంతా చదువుకునేలా కషి చేద్దాం అన్నారు. బాలలపై సాంఘిక అన్యాయాలను వ్యతిరేకిద్దాం అని, బాల్య వివాహాలు వద్దే వద్దని, బాలల భవిష్యత్తు కోసం అందరూ కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఉప కార్మిక కమిషనర్ ఎం.సునీత మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రభుత్వం చేపట్టిన యాక్షన్‌మంత్ కార్యక్రమం జయప్రదంగా సాగుతుందన్నారు. ఈ మేరకు జిల్లాలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి 19 మంది బాల కార్మికులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, ఎపి ఎస్‌సిపిసిఆర్ సభ్యులు జి సీతారాం, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరి, డిఎల్‌డిఎ అధికారి పూర్ణిమ, డిసిపి యు.రమేష్, విశాఖ ఎన్జీవో ఫోరం అధ్యక్షులు డాక్టర్ శశిప్రభ తదితరులు మాట్లాడారు.

అనుసంధన్ యువ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా స్థాపించిన అనుసంధన్ యువ వెబ్ సైట్, బ్రోచర్‌లను సోమవారం ఆంధ్ర యూనివర్సిటీ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతకు విద్యార్హతతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఉండాలనే ఉద్దేశంతో ప్రతి జిల్లాకూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభించారని తెలిపారు. అనుసంధన్ యువ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రానున్న రోజుల్లో నూతన స్టార్టప్‌లు ప్రారంభించే వారికి ఇది ఒక మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, ఎయు వీసీ ప్రసాద్‌రెడ్డి, ఉత్తర నియోజకవర్గ వైసిపి సమయకర్త కెకె.రాజు తదితరులు పాల్గొన్నారు.

యువ వెబ్‌సైట్, బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సుబ్బారెడ్డి తదితరులు

స్పందన అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, స్పందన వెబ్ సైట్‌లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని 24 గంటల్లోగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపాలన్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఆధ్వర్యాన నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తనిఖీ చేసి అపరాధ రుసుం వసూలు చేశారు. నగర పరిధిలోని 8 జోన్లలో ప్లాస్టిక్ అమ్మే దుకాణాలపై, వాడే వర్తకులపై దాడులు జరిపారు. నిషేధిత ప్లాస్టిక్‌ను దుకాణదారుల నుంచి పట్టుకున్నారు. 27 దుకాణాల్లో తనిఖీ చేసి రూ.71,300 అపరాధ రుసుం వసూలుచేశారు. 64.10కిలోల ప్లాస్టిక్ పట్టుకున్నట్లు అదనపు కమిషనర్ తెలిపారు.

బ్యాటరీ-స్వాపింగ్ స్టేషన్ ఆవిష్కరణ

బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్ ప్రారంభంలో మంత్రి విడదల రజని తదితరులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి సహకారం, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులతో విశాఖపట్నం మొట్టమొదటి బ్యాటరీ-స్వాపింగ్ స్టేషన్‌ను లోహియా ఆవిష్కరించింది. ఈ వినూత్న కార్యక్రమం ఎలక్ట్రిక్ వాహనాల యాక్సెసిబిలిటీ, సౌలభ్యాన్ని పెంచడమే కాకుండా చెత్త సేకరణకు కీలకమైన సేవను అందిస్తుంది. బ్యాటరీ స్వాపింగ్ సిస్టమ్ పూర్తిగా ఛార్జ్ చేస్తే డ్రైన్డ్ బ్యాటరీల్లో అతుకులు లేకుండా మార్పిడికి అనుమతిస్తుంది. ఈ వినూత్న బ్యాటరీ-స్వాపింగ్ సిస్టమ్‌ను విశాఖపట్నంకు తీసుకురావడానికి తాము సంతోషిస్తున్నామని లోహియా సిఇఒ మిస్టర్ ఆయుష్ లోహియా తెలిపారు. బ్యాటరీ-స్వాపింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి విడుదల రజని, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్, కలెక్టర్, కమిషనర్ పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT: GAJUWAKA
I.A.49/2023 in O.S.2/2023

Between:
P. Vijay Kumar & others ...Petitioners/Plaintiffs
And:
K. Pydithalli and others ...Respondents/Defendants

NOTICE

To,
R-9: Smt. Boddhani Padmaja, W/o. B. Satyanarayana (52/F), R/at D.No. 50-103/1/1, Pampana's Residency, P & T Colony, Seethammadhara, Visakhapatnam-13.
R-10: Ms. Boddhani Sravya, D/o. B. Satyanarayana (25/F), Rest-do-
R-11: Sri Boddhani Varun Sai Manikanth, S/o.B.Satyanarayana (21/M), Rest-do-
R-12: Sri Koyyana Ganesh, S/o. K. Subba Rao (48/M), R/at Flat No.16, 1st Floor, Sri Lakshmi Venkateswara Nilayam, Nagondhahalli, White Fields, Bangalore-560066.
R-13: Smt. Nodagala Uma Durga Soujanya, D/o. N. Srinivasu (27/F), R/at D.No.1-7-98, Singapore Colony, Akkireddipalem, BHPV Post, Visakhapatnam-12.
R-14: Sri Nodagala Venkatesh, S/o. N. Srinivasu (31/M), Rest-do-

The above named petitioners/plaintiffs has filed the above petition against the respondents for specific performance of contract and for other reliefs and filed the above petition for not to alienating the property and the matter coming for your appearance and stands posted to **25-07-2023**, on that day you are personally or through Advocate attend before the above said Hon'ble Court at **10:30 A.M** failing which the matter will be decided by the Hon'ble Court under the provisions of law.

LANKA SRINIVAS KUMAR, Advocate, Visakhapatnam, **Cell: 98481 99706.**

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT: GAJUWAKA
O.S.2/2023

Between:
P. Vijay Kumar & others ...Plaintiffs
And:
K. Pydithalli and others ...Defendants

SUMMONS

To,
D-9: Smt. Boddhani Padmaja, W/o. B. Satyanarayana (52/F), R/at D.No. 50-103/1/1, Pampana's Residency, P & T Colony, Seethammadhara, Visakhapatnam-13.
D-10: Ms. Boddhani Sravya, D/o. B. Satyanarayana (25/F), Rest-do-
D-11: Sri Boddhani Varun Sai Manikanth, S/o. B.Satyanarayana (21/M), Rest-do-
D-12: Sri Koyyana Ganesh, S/o. K. Subba Rao (48/M), R/at Flat No.16, 1st Floor, Sri Lakshmi Venkateswara Nilayam, Nagondhahalli, White Fields, Bangalore-560066.
D-13: Smt. Nodagala Uma Durga Soujanya, D/o. N. Srinivasu (27/F), R/at D.No.1-7-98, Singapore Colony, Akkireddipalem, BHPV Post, Visakhapatnam-12.
D-14: Sri Nodagala Venkatesh, S/o. N. Srinivasu (31/M), Rest-do-

The above named plaintiffs has filed the above suit against the defendants for specific performance of contract and for other reliefs and the matter coming for your appearance and stands posted to **25-07-2023**, on that day you are personally or through Advocate attend before the above said Hon'ble Court at **10:30 A.M** failing which the matter will be decided by the Hon'ble Court under the provisions of law.

LANKA SRINIVAS KUMAR, Advocate, Visakhapatnam, **Cell: 98481 99706.**

IN THE HON'BLE COURT OF THE XIII ADDL. DISTRICT JUDGE AT: GAJUWAKA
I.A.50/2023 in O.S.2/2023

Between:
P. Vijay Kumar & others ...Petitioners/Plaintiffs
And:
K. Pydithalli and others ...Respondents/Defendants

NOTICE

To,
R-9: Smt. Boddhani Padmaja, W/o. B. Satyanarayana (52/F), R/at D.No. 50-103/1/1, Pampana's Residency, P & T Colony, Seethammadhara, Visakhapatnam-13.
R-10: Ms. Boddhani Sravya, D/o. B. Satyanarayana (25/F), Rest-do-
R-11: Sri Boddhani Varun Sai Manikanth, S/o. B.Satyanarayana (21/M), Rest-do-
R-12: Sri Koyyana Ganesh, S/o. K. Subba Rao (48/M), R/at Flat No.16, 1st Floor, Sri Lakshmi Venkateswara Nilayam, Nagondhahalli, White Fields, Bangalore-560066.
R-13: Smt. Nodagala Uma Durga Soujanya, D/o. N. Srinivasu (27/F), R/at D.No.1-7-98, Singapore Colony, Akkireddipalem, BHPV Post, Visakhapatnam-12.
R-14: Sri Nodagala Venkatesh, S/o. N. Srinivasu (31/M), Rest-do-

The above named petitioners/plaintiffs has filed the above petition against the respondents for specific performance of contract and for other reliefs and filed the above petition for not to make any construction in the property and the matter coming for your appearance and stands posted to **25-07-2023**, on that day you are personally or through Advocate attend before the above said Hon'ble Court at **10:30 A.M** failing which the matter will be decided by the Hon'ble Court under the provisions of law.

LANKA SRINIVAS KUMAR, Advocate, Visakhapatnam, **Cell: 98481 99706.**

IN THE HONOURABLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 416 / 2022

Between:
Bank of Maharashtra, Muralinagar Branch, Visakhapatnam, Rep. by its Senior Manager . . . Plaintiff
And:
M/s. R.Venkata Ramaraju & Co., Rep. by its Managing Partners, 1) Mr. Alluri Seetha Rama Raju & 2) Mr. Tumapala Ravi and 2 others . . . Defendants

To
The Defendants:
1. M/s. R.Venkata Ramaraju & Co., Rep. by its Managing Partner, 1) Mr.Alluri Seetha Rama Raju & 2) Mr. Tumapala Ravi, Flat No. 101, Satyasadan, Near Varma Complex, Muralinagar, Visakhapatnam-07
2) Mr. Alluri Seetha Rama Raju, S/o. Late AV Narasimharaju, Aged 58 years, Flat No. 203, Sandeep Eternal, F.B. Nagar, Old Alwal, Secunderbabd-500010
3) Mr. Tumapala Ravi, S/o. Tata Rao Aged 44 years, Flat No. 101, Satyasadan, Near Varma Complex, Muralinagar, Visakhapatnam-07.

SUMMONS

Please take summons that the above named plaintiff bank filed the above suit against you for recovery of money basing on loan documents and that the Honourable Court was pleased to order to issue summons to you and the same is stands posted to **27-06-2023** for your appearance. Hence, you should appear either in person on through a pleader on the above said date at **10-30 A.M.** before the above said Honourable Court to answer all the material questions, failing which the matter will be heard and determined in your absence as per law.

(By Order of the Court)
CH.VENKATA RAO
Advocate, # 54-11-20, Issukathota, Visakhapatnam-22
Cell : 9949505801
Visakhapatnam
Dt. 12-06-23

పాఠశాలను సందర్శించిన డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి -కరాస: వేసవి సెలవులు ముగిసి, పాఠశాలలు పున:ప్రారంభమైన నేపథ్యంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం 52వ వార్డు, కరాసలోని జివిఎంసి ప్రాథమిక పాఠశాలను నగర డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ సందర్శించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పిల్లలకు రాగి జావ, జగనన్న గోరుముద్ద పంపిణీని ప్రారంభించి, పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, వేసవి ఎండలు తీవ్రత కొనసాగుతున్న నేపథ్యంలో పిల్లలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.త్వరలో విడుదల కాబోయే అమ్మఒడి పథకానికి పిల్లల తుది జాబితా సిద్ధం చేయాలని, జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ సక్రమంగా చేయాలని హెచ్ఎం, ఇతర సిబ్బందికి సూచించారు.

వైభవంగా నూకాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని.విలాస్‌ఖాన్‌పాలెం గ్రామంలో నూతనముగా నిర్మించిన ఆలయంలో నూకాలమ్మ విగ్రహంతోపాటు ఆలయంపై కలశ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా రెండు వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నల్లి సత్యవతి అధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరిగింది. రెండు రోజుల పాటు వేడుకలను నిర్వహించారు. పొట్నూరు గ్రామంలో కోదండరామస్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఅన్నసమారాధనలో దాదాపు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేసి, అర్హులకు సంక్షేమ పథకాలను అందించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేవిధంగా కృషి చేయాలని 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అన్నారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో నియోజకవర్గసమన్వయకర్త కెకె.రాజు ఆదేశాలతో కొత్తగా నియమితులైన వాలంటీర్లకు నియామక పత్రాలను అందజేశారు. 53వవార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబెర్ బర్కత్ ఆలీ 26వ వార్డు ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి, షేక్ బాబ్జి, కె చిన్నా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వశక్తి భవనం ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధిలో రూ 41.50 లక్షలతో నిర్మించిన స్వశక్తి భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు

పెంచిన భూముల ధరలను పున:పరిశీలించాలి

ప్రజాశక్తి -మధురవాడ : రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు మధురవాడ ప్రాంతంలో భూముల ధరల పెంపులో హేతుబద్ధత లేదని, ఇష్టారాజ్యంగా ధరలను పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వైసీపీ నాయకుడు వాండ్రశి రవికుమార్ అన్నారు. పెంచిన భూముల ధరలను మరోమారు పరిశీలించాలని మధురవాడ సబ్ రిజిస్ట్రార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన భూముల ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చార్జీలు కూడా పెరిగాయన్నారు. మధురవాడ ప్రాంతంలో భూముల ధర, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపులో ఎటువంటి హేతుబద్ధత లేకుండా చేపట్టినట్లు స్పష్టమౌతోందన్నారు. అయోధ్య నగర్ లేఅవుట్‌లో ధరలను రూ.22 వేల నుంచి రూ.25 వేలకు పెంచితే, ఆ పక్కనే ఉన్న నగరంపాలెం గ్రామకంఠం, చుట్టుపక్కల ఉన్న పదిహేను ఇరవై అడుగుల ప్రైవేటు లేఅవుట్లకు ధరలను రూ.22 వేల నుంచి రూ.30 వేలకు పెంచారన్నారు. నగరంపాలెం, మల్లయ్య పాలెం గ్రామకంఠాలలో చాలా వరకు తల్లిదండ్రులు పిల్లలకు గిఫ్ట్ డీడ్లు కింద రిజిస్ట్రేషన్లు ఎక్కువగా చేస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో పెంచిన ధరలు వారికి భారంగా మారనున్నాయన్నారు అయోధ్యనగర్ లేఅవుట్‌లో వందల ఎకరాల విస్తీర్ణంలో వుడా అప్రూవల్ లేఅవుట్లు వేసి క్రయవిక్రయాలు జరిగే ఉందని, ఇలాంటి ప్రాంతంలో ఎక్కువ ధరను ఏ ప్రాతిపదికన పెంచారో అర్థం కావడం లేదన్నారు. దీనిపై పున:పరిశీలన జరిపి, హేతుబద్ధమైన ధరలను నిర్ణయించాలని కోరారు.

బాలుని మృతి కేసులో చర్యల్లో నిర్లక్ష్యం !

పోలీసుల తీరును నిరసిస్తూ బాధితుల ఆందోళన, రాస్తారోకో

ప్రజాశక్తి-పెందుర్తి : మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో ఐదేళ్ల బాలుడు తేజ మృతి కేసులో పోలీసుల చర్యలను నిరసిస్తూ సోమవారం రాత్రి బాధిత కుటుంబీకులతోపాటు ఆ గ్రామస్తులు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించడంతో ఉద్రిక్తత నెలకొంది. నాలుగు రోజులు క్రితం మండలం ఎస్ఆర్ పురం గ్రామంలో ఐదేళ్ల బాలుడు తేజ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన విదితమే. పోస్టుమార్టం వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని చెప్పిన పోలీసులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు.

పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న ఎస్ఆర్ పురం గ్రామస్తులు

బాధిత కుటుంబీకులతోపాటు పెద్దఎత్తున ఎస్ఆర్ పురం గ్రామస్తులంతా కదిలి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. దాదాపు అరగంటసేపు రోడ్డుపైనే ఆందోళన చేపట్టి వాహనాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా మృతుడు తేజ తల్లి నారాయణమ్మ బంధువులు మీడియాతో మాట్లాడుతూ తేజ మృతి చెందిన ఘటనలో పోలీసులు ఏ విధమైన న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డను బలిగొన్న వాళ్ళు తమ కళ్లెదుటే తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఘటనలో నిజానిజాలేమిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

రఘు కళాశాలలో అంతర్జాతీయ వర్క్‌షాప్

సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అడ్వాన్సెస్ ఇన్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అండ్ ఏంటీనా టెక్నాలజీస్ ఫర్ స్పేస్, వెహికలర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్ అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు కళాశాల సమావేశ మందిరంలో జరిగిన వర్క్ షాప్‌ను అమెరికాకు చెందిన రావుస్ కన్సల్టెంట్స్ సిఇఒ డాక్టర్ సుధాకరరావు ప్రారంభించారు. సదస్సుకు రఘు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇసిఇ విభాగాధిపతి ఆచార్య పి సతీష్ రామచౌదరి సమన్వయకర్తగా వ్యవహరించారు. అమెరికా, టర్కీ, తైవాన్, భారత్ దేశాలకు చెందిన సాంకేతిక నిపుణులు, ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలు, ఆచార్యులు భాగస్వాములను చేస్తూ ప్రత్యక్ష జ్ఞానాన్ని, అధునాతన సాంకేతికతలను పరిచయం చేస్తూ సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రారంభించిన అనంతరం డాక్టర్ సుధాకరరావు 'అడ్వాన్స్ ఏంటీ నా డిజైన్స్ ఫర్ స్పేస్, ఎయిర్ గ్రౌండ్ కమ్యూనికేషన్స్ సింపుల్ ఈజ్ ఎలిజెంట్' అంశంపై ప్రసంగించారు. బెంగుళూరుకు చెందిన క్వా డైన్ వైర్లెస్ సంస్థ సిఇఒ సిఎస్ రావు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ పబ్లిక్ 5జి నెట్ వర్క్ ఆర్కిటెక్చర్ ' అంశంపై అమెరికా నాసా సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ నసీర్ చాహత్, మార్స్ హెలికాప్టర్ కమ్యూనికేషన్ లింగ్ అండ్ ఇన్నోవేషన్ ఏంటినాస్ ఫర్ క్యూ బాట్స్, లాండర్స్, రోవర్స్ అంశంపై తైవాన్ వర్సిటీ ఆచార్యులు డెస్మెండ్ సిమ్, అమెరికాకు చెందిన డాక్టర్ గౌరంగి గుప్త, జెఎన్‌టియు ఆచార్యులు ఆర్ రమణారెడ్డి తదితరులు పలు అంశాలపై ప్రసంగించారు. సదస్సు నిర్వహకులను,అతిథులను రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు అభినందించారు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

గాజువాకలో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీవిద్య

ప్రజాశక్తి - గాజువాక : బాల కార్మిక నిర్మూలన అత్యంత అవసరమని గాజువాక కోర్టు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శ్రీవిద్య అన్నారు. బాల కార్మిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా గాజువాక టిఎన్ఆర్ టిటికే కళాశాలలో అవగాహన సదస్సులో మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగినప్పుడే ,సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ప్రేమలత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవి స్వామి, కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు రొయ్య విశ్వనాథ్, శ్రీనివాసరావు, రెడ్డి సూర్యనారాయణ, ఆదిలక్ష్మి, పార్వతీశం, శ్రీనివాసరావు, జెడ్ శ్రీరామ్ పాల్గొన్నారు..

ఆరిలోవ : బాలకార్మిక నిర్మూలన అందరి బాధ్యతగా కృషి చేయాలని బాల వికాస్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాష్ అన్నారు. సోమవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చినగదిలి తహశీల్దారు కార్యాలయం దరి ప్రభుత్వ బాలికల గృహంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ సమాజానికి బాల కార్మిక వ్యవస్థ ఒక సవాలుగా మారిందని, దీనికి ముఖ్యకారణం పేదరికం, అమాయకత్వం అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు చెందిన వారే బాల కార్మికులుగా ఉన్నారన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రస్తుతం ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా ప్రభుత్వాలు అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాలికలకు పల్లురకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. సమావేశంలో డాక్టర్ బాబ్జి, హాస్టల్ పర్యవేక్షణాధికారి ఎవి.సునీత, ఉపాధ్యాయులు రమణమ్మ, కె.సరస్వతి, జి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నరవ ప్రకాష్

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి- భీమునిపట్నం : మండలంలోని నిమ్మవానిపాలెం గ్రామంలో అద్దె ఇంట్లో నివాసముంటున్న శ్రీకాకుళం జిల్లా ఒప్పంగి గ్రామానికి చెందిన యాగాటి లోకేశ్వరరావు(22), ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో పడక గదిలో బెడ్ షీట్‌తో ఫ్యాన్ హుక్కుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ తాతారావు కథనం ప్రకారం.. మండలంలోని చిప్పాడ, దివీస్‌లో ఏడాది క్రితం ఉద్యోగంలో చేరిన యాగాటి లోకేశ్వరరావు మరో ఇద్దరు సహచర ఉద్యోగులతో కలిసి నిమ్మవానిపాలె లో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. అయితే ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న బెడ్ రూమ్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి మద్యం అలవాటు ఉందని, మతి స్థిమితం లేదని ప్రాథమిక విచారణలో పోలీసులు అభిప్రాయపడ్డారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి- పెందుర్తి : విద్యుత్ షాక్ తగిలి సాయి(23) అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.పెందుర్తి డిఆర్ డిఫెన్స్ కాలేజీ యాజమాన్యం తెలిపిన వివరాలివి. పార్వతీపురం ప్రాంతానికి చెందిన .సాయి (23) దినసరిగా కూలిగా పనిచేసేందుకు వచ్చాడన్నారు. సోమవారం ఉదయం కాలేజీలో పనిచేస్తుండగా పొడవైన రాడ్డు పైకెత్తుతుంటే పైనున్న కరెంటు తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడని కాలేజీ యాజమాన్యం తెలిపారు. సాయిని దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లామని, అయినా ఫలితం లేకపోయిందన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

గ్రంథాలయ భవనం ఆధునికీకరణకు నిధులు

ప్రజాశక్తి-పద్మనాభం.: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు సోమవారంతో ముగిసాయి. ముగింపు సమావేశంలో ఎంపిపి కె.రాంబాబు పాల్గొని మాట్లాడుతూ, గ్రంథాలయ సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. గ్రంథాలయ భవన మరమ్మతులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో రూ.5లక్షలు మంజూరై ఉన్నాయని, ఆ నిధులతో గ్రంథాలయాన్ని అన్ని హంగులతో ఆధునికీకరిస్తామన్నారు దీనికి నిధులు చాలకపోతే, మండల పరిషత్ నుంచి సమకూరుస్తామని భరోసానిచ్చారు. వేసవి విజ్ఞానశిబిరంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలను అభినందించి, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నను సోమవారం స్వచ్ఛభారత్ కమిషన్ డైరెక్టర్ రూప మిశ్రా, రాష్ట్ర దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ రామచంద్ర మోహన్, భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు దంపతులు సీనియర్ సినీనటి వాణిశ్రీ తదితరులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి నరసింహారాజు, ఆలయ పర్యవేక్షకులు పి నర్సింగరావు ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాస్ ఆచార్యులు ఆలయ సాంప్రదాయ ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు.కప్పస్తంభాన్ని ఆలింగనం, బేడా మండపం చుట్టూ ప్రదక్షణలు, స్వామి అంతరాలయంలోనూ గోదాదేవి సన్నిధిలోను గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించగా అధికారులు స్వామి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు.

ఘనంగా పైడితల్లమ్మ తోలేళ్ల ఉత్సవం

ప్రజాశక్తి- సింహాచలం: అడివరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం, సింహాద్రి అప్పన్న సోదరి పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా సోమవారం తోలేళ్ల పండుగను గ్రామస్తులు దేవస్థానం అధికారులు ఘనంగా నిర్వహించారు. తోలేళ్ల పండుగ సందర్భంగా సింహాచలం ప్రధాన కూడలి వద్ద శ్రీకాకుళం కళ్యాబృందంతో సీతారామ కళ్యాణం అనే బుర్రకథను ఏర్పాటు చేశారు అనంతరం గ్రామస్తుల సహకారంతో ఆర్కెస్ట్రాను నిర్వహించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పెందుర్తి :వెంకటాద్రిపై వెలసిన శ్రీవల్లి సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి స్వామి ఆలయ రెండవ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను అలంకరించి వైదికులు సాంప్రదాయబద్ధంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శరగడం చిన అప్పలనాయుడు దంపతులు పాల్గొన్నారు.

ఒడిశా రైలు ప్రమాద మృతులకు న్యాయవాదుల ఘననివాళి

వెలిగించిన కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- లీగల్ రిపోర్టర్ : ఒడిశా రైలు ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని విశాఖపట్నంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కోర్టు ప్రధాన ద్వారం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చింతపల్లి రాంబాబు మాట్లాడుతూ ప్రాణాల కోల్పోయిన వారి కుటుంబాలకు రైల్వే తరఫున కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకునే చర్యలు చేపట్లాని, అలాగే మృతుల కుటుంబాలకు చెందిన వ్యక్తులకు రైల్వేలో ఉద్యోగాలు ఇప్పించాలని, ఇటువంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా రైల్వే కవచ్ అనే వ్యవస్థను భారతదేశం అంతటా ఏర్పాటు చేయాలని, రైల్వేలో సరిపడా ఉద్యోగులను నియమించాలని, డిమాండ్ చేశారు. అలాగే మృతుల కుటుంబాలకు సరైన సహాయం అందని యెడల, వారికి విశాఖపట్నం న్యాయవాదుల సంఘం ఉచితంగా న్యాయ సహాయం చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, పలకా శ్రీరామమూర్తి, న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యులు, పలువురు న్యాయవాదులు పాల్గొని నివాళులర్పించారు.

దళితుడిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి- సీతమ్మధార : అంబేద్కర్ జయంతి నిర్వహించారని కక్ష కట్టి మహారాష్ట్రలో దళిత యువకుడు అక్షయ భలేరావును హతమార్చిన మరాఠా నిందితులను కఠినంగా శిక్షించాలని గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.ప్రజ్ఞ మండిపడ్డారు. సోమవారం బుల్లయ్య కాలేజీదరి అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల ఒకటిన మహారాష్ట్ర నాందేడ్ జిల్లా బోందార్ హవేలీ గ్రామంలో తొలిసారిగా అంబేద్కర్ జయంతిని నిర్వహించారన్న కక్షతో అక్షయ భలేరావు అనే దళితుడిపై అదే గ్రామానికి చెందిన తొమ్మిది మంది మరాఠా కులస్థులు మారణాయుధాలతో దాడిచేసి హత్యచేశారన్నారు. దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని జాతీయ ఉత్సవంగా జరుపుకుంటుంటే, అంబేద్కర్ సొంతరాష్ట్రం మహారాష్ట్రలో ఈ దారుణమేంటని ప్రశ్నించారు. హంతకులను కఠినంగా శిక్షించి, తద్వారా ఇలాంటి ఘటనలు ఇంకెక్కడా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి గార సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బి. గౌతమ్ బాబు, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎం.మల్లయ్య రాజు పాల్గొన్నారు

స్పందన సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- విశాఖపట్నం : జ్ఞానాపురంలోని జివిఎంసి ఐదో జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి నాలుగు వినతులు వచ్చాయి. ఆర్జీదారుల నుంచి జోనల్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అర్జీలను స్వీకరించి, పరిశీలించారు టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి రెండు, రెవెన్యూ, యుసిడి విభాగాలకు సంబంధించి చెరొక వినతి వచ్చిందని జెడ్‌సి తెలిపారు. సంబంధిత అధికారులకు వాటిని రిఫర్ చేసి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కార్యక్రమంలో సూపరెంటిండెంట్లు టిఎస్ఎన్ రాజు, ఆర్. రాజు, రెవెన్యూ ఆర్ఒ బాబూరావు, రాజ్యలక్ష్మి జివిఎంసి ఇఇ శ్రీనివాసరావు, టి. ప్రసన్న రెడ్డి వాటర్ వర్క్స్ ఇఇ సూరిశెట్టి శేఖర్ ,డి శ్రీనివాసవర్మ, టౌన్ ప్లానింగ్ ఎసిపి ఐవి రమణమూర్తి, పబ్లిక్ హెల్త్ ఎంఎంహెచ్ఒ డాక్టర్ ఎ సునీల్ కుమార్, సూపర్‌వైజర్ జనార్ధన్, సచివాలయం అడ్మిన్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. టిటిడి ఛైర్మన్, వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి కేట్ కట్ చేశారు. ముత్తంశెట్టికి వైవి సుబ్బారెడ్డి తో పాటు పలువురు నాయకులు వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఏమ్మెల్సీ వరుదు కల్యాణి, జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, కార్పొరేటర్లు అక్కరమాని పద్మ, దౌలపల్లి కొండబాబు, వివిధ వార్డుల వైసీపీ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు.

మెగా వైద్య శిబిరం ఏర్పాటు

చిట్టివలస ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 680మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. స్థానిక సిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం ఫణికుమార్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎబి మల్లికార్జునరావు, చేపలుప్పాడ, భీమిలి, తగరపువలస పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి, అఖిల, సుస్మిత, తగరపువలస ఎంపిహెచ్ఇఒ జి.రాజ్‌కుమార్, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు అనిల్ నీరుకొండ, ఉజ్వల్, పినాకిల్ వంటి ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొని సేవలు అందించారు. వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టితో పాటు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సందర్శించారు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయనే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, ఇతర నేతలు పాల్గొన్నారు

వైవి సుబ్బారెడ్డితో కలిసి కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ముత్తంశెట్టి

ఘనంగా ముత్తంశెట్టి జన్మదిన వేడుకలు

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లోని వైసిపి మండల పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైసిపి మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో వంద కిలోల జన్మదిన కేకును కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రాజంబాబు, జెడ్‌పిటిసి ఎన్.గిరిబాబు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నేతలు పాల్గొన్నారు.

సాధారణ శస్త్రచికిత్సతో శుక్ల అంధత్వ నివారణ

డాక్టర్ ఫంకజ్ పరశురాం దోంగ్రే

ప్రజాశక్తి - ఆరిలోవ : అంధత్వానికి కంటిలో ఏర్పడే శుక్లంప్రధాన కారణమని, శుక్లం వల్ల వచ్చే అంధత్వాన్ని సాధారణ శస్త్రచికిత్స ద్వారా నివారించవచ్చని ఎల్.వి.ప్రసాద్ ఇనిస్టిట్యూట్, జిఎంఆర్ వరలక్ష్మీ క్యాంపస్ కన్సల్టెంట్ డాక్టర్ ఫంకజ్ పరశురాం దోంగ్రే అన్నారు. ప్రపంచ శుక్లాల మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్‌వి ప్రసాద్ కంటిఆసుపత్రిలో కంటిలో శుక్లాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫంకజ్ మాట్లాడుతూ వయసు రీత్యా కంటిలో శుక్లాలు (కాటరాక్ట్) ఏర్పడటం సహజమన్నారు. ఇందుకు మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, కంటి గాయాలు, ఇన్‌ఫెక్షన్లతో పాటు కొన్ని రకాల దీర్ఘకాలంగా మందులు మాడటం, పొగ తాగటం శుక్లాలు పెరగటానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చన్నారు. శుక్లం వచ్చే అంధత్వాన్ని సాధారణ శస్త్ర చికిత్స ద్వారా నివారించ వచ్చన్నారు. శుక్లం ప్రారంభదశలో కళ్ళద్దాలు మార్చుకుంటే కొంత ప్రయోజనం ఉన్నప్పటికీ, శుక్లం పెరిగే కొలదీ శస్త్రచికిత్స మాత్రమే సరైన ఎంపిక అవుతుందన్నారు. శస్త్ర చికిత్స అనంతరం శుక్లాలు తిరిగి రావు, కానీ కాలానుగుణంగా మసక చూపు రావచ్చన్నారు. శుక్లాల శస్త్ర చికిత్సలో పురోగతి ఉన్నప్పటికీ, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులచే శస్త్ర చికిత్స చేయించుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. శుక్లాల శస్త్రచికిత్స అనంతరం కనీసం 7 రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకోవడం అవసరమన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-సీతమ్మధార : అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైసిపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ ఛైర్మన్ కెకె.రాజు అన్నారు. సోమవారం జివిఎంసి 24వ వార్డు చైతన్యనగర్ ప్రాంతంలో స్థానిక్ష కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డితో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వమూ చేయని, చేయలేని పథకాలతో ప్రజలకు సంక్షేమంతో కూడిన సుపరిపాలనను సిఎం జగన్ అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడం, జవాబుదారీగా పాలనను కొనసాగించాలనే లక్ష్యంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఇతర నేతలను గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుస్తున్నట్లు వెల్లడించారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎపిడి దుర్గా ప్రసాద్, ,డైరెక్టర్ పైడి రమణ, రాయుడు శ్రీను, 24వ వార్డు నాయకులు కర్రి మురళీకృష్ణ రెడ్డి, గుడ్ల బి.రామిరెడ్డి, బాచి, రఘురామ్, లావణ్య, వరంజని, సీనియర్ నాయకులు షేక్ బాబ్జి, బి. గోవింద్, కె.చిన్నా,సేమట్ల వెంకటేష్, దుర్గ, నాయుడు, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న కెకె.రాజు

అసోసియేషన్ అధ్యక్షునిగా విష్ణుప్రసాద్

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్‌లోని విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా డాక్టర్ సజ్జ పాండురంగ ప్రసాద్ (విష్ణ ప్రసాదు)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం రాత్రి జరిగిన ఎన్నికల్లో ఈ మేరకు విష్ణ టెక్ ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. రెండేళ్లకోసారి జరిగే అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికల్లో భాగంగాసోమవారం అధ్యక్షునిగా టెక్ ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. మిగతా కమిటీని మరో మూడు రోజుల్లో వెల్లడించే అవకాశం ఉందని, మాజీ ఉపాధ్యక్షులు కృష్ణ ప్రసాద్ తెలిపారు.

విష్ణు టెక్ ప్రసాద్

తహశీల్దార్‌కు సత్కారం

తహశీల్దార్‌ను సత్కరిస్తున్న అంబేద్కర్ సేవా సమితి సభ్యులు

ప్రజాశక్తి- పెందుర్తి: పెందుర్తి తహశీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన శ్యాంప్రసాద్‌ను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవా సమితి సభ్యులు, ఉత్తరాంధ్ర అసంఘటిత కార్మిక సంఘం వ్యవస్థాపకులు డుంబారి రామారావు, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు సభ్యులు బొనీల జోసెఫ్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ పి సుబ్బారాయుడు, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు, మాల మహానాడు ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు గొల్ల ఈశ్వరరావు, . విశాఖ జిల్లా రెల్లి కుల సంఘం అధ్యక్షులు జలగడు శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త తహశీల్దార్‌ను సత్కరించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

స్మార్ట్ నానో టెక్నాలజీపై 6 నుంచి గీతంలో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం, ఖతార్‌లోని ఖతార్ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వచ్చేనెల 6 నుంచి 8వ తేదీ వరకు విశాఖలోని గీతం ప్రాంగణంలో అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నాయని స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.శ్రీకృష్ణ తెలిపారు.

ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 50 మందికి పైగా శాస్త్రవేత్తలు ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరు కానున్నారని తెలిపారు. సదస్సులో బయోమెటీరియల్స్, సోలార్ సెల్స్, సెమీకండక్టర్ టెక్నాలజీ, హైడ్రోజన్ ప్రొడక్షన్, స్మార్ట్‌నానో సెన్సార్స్, టిస్యూ ఇంజనీరింగ్, త్రిడి, 4డి ప్రింటింగ్, హైటెక్ డివైజస్, ఇనార్గానిక్, సాఫ్ట్‌మెటీరియల్స్ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు ఉంటాయని సదస్సు కో కన్వీనర్ ప్రొఫెసర్ అనీమా దధిచి తెలిపారు. సదస్సులో పాల్గొనదలచిన వారు ఈనెల 15వ తేదీలోగా సదస్సు వెబ్‌సైట్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగంకో కన్వీనర్‌ను సంప్రదించాలని సూచించారు.

తగ్గుతున్న చెరుకు సాగు

- పెరిగిన పెట్టుబడులు
- గిట్టుబాటు ధర కల్పించని ప్రభుత్వాలు
- బెల్లం మార్కెట్‌లో క్షీణించిన ఎగుమతులు
- పంటకు దూరమవుతున్న రైతులు

ప్రజాశక్తి-చోడవరం

చెరుకు సాగు నుండి రైతులు ఏడాదికి ఏడాది దూరమవుతున్నారు. పెట్టుబడులు పెరిగిపోవడం, గిట్టుబాటు లేకపోవడం, దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం రైతుల పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించడం, వీటికి తోడు కూలీలు కొరత వంటివి చెరుకు సాగుకు రైతును దూరం చేస్తున్నాయని చెప్పవచ్చు. రాష్ట్రంలోని ఉమ్మడి విశాఖ జిల్లాలో చెరుకు ప్రధానమైన వ్యాపార పంట. జిల్లాలో గతంలో గోవాడ, ఏటికొప్పాక, తాండవ, తుమ్మపాల నాలుగు చక్కెర కర్మగారాల్లో సుమారుగా 11 లక్షల 50 వేల టన్నులు చెరుకు క్రషింగ్ జరిగేది. రాను రాను ప్రభుత్వ ప్రోత్సాహకం కరువు అవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటూ మూడు ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. గోవాడ ఆర్థిక నష్టాలతో కొట్టుమిట్టాడుతోంది. ఏడాదికి ఐదు లక్షల 50 వేలు టన్నులు క్రషింగ్ సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీ నేడు రెండు లక్షల టన్నులకు పడిపోయింది. అనకాపల్లి, చోడవరం, మాడుగుల, నర్సీపట్నం నియోజకవర్గాల పరిధి 32 వేల ఎకరాల్లో చెరుకు సాగు అయ్యేది. ప్రస్తుతం ఈ సంఖ్య ఎనిమిది వేల ఎకరాలకు చేరుకుంటుందని అధికారులు చేస్తున్నారు.

సాగుకు అపారమైన ఖర్చు. ఎకరా చెరుకు తోటకు ప్రాథమిక దశ నుండి దుక్కుకు 6000 రూపాయలు, చెరుకు విత్తనకు రూ.12000, నాట్లకు, రూ.6000, ఎరువులు పురుగుమందుకు రూ.4000, గొప్పులకు రూ.8000, జడ చుట్టుటకు మూడు దఫాలకు రూ.9000, చెరుకు తయారైన తర్వాత ఫ్యాక్టరీకి తరలించడానికి తన్నుకు వాహన కూలీలు ఖర్చు రూ.1200 వరకు ఖర్చు అవుతుంది. సరాసరి ఎకరాకు 30 టన్నులు చెరుకు దిగుబడి అయితే రూ.36 వేల వరకు ఈ ఖర్చులు అవుతాయి. ఎకరా చెరుకునాటి ఇంత చేతికి వచ్చేవరకు సుమారు 70 వేలకు పైబడి ఖర్చు అవుతుంది. ఉడుపుతోటకు ఖర్చు అధికమైన రెండవ యాడాది వచ్చే కార్సీ తోటలకు చీడపురుగులు ఆశించి నిలువునా ఎండిపోవడంతో నష్టాలు మరింత ఎక్కువయ్యాయి. సరాసరి దిగుబడి ఎకరాకు 30 టన్నులు లెక్కన ఫ్యాక్టరీ చెల్లించే టన్నుకు 2500 చొప్పున 75000 వస్తుంది. అది కూడా ఫ్యాక్టరీలు సకాలంలో చెల్లించడం లేదు. గత సీజన్‌లో చెరుకు సరఫరా చేసిన రైతులకు మూడు నెలల కావస్తున్న ఇంకా అందరికీ బిల్లులు బట్వాడా జరగలేదు. ప్రభుత్వం చెరుకుకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో చెరుకు పంట పూర్తిగా దివాలా సాగుగా తయారైందని రైతులు అంటున్నారు.

గత మూడు సంవత్సరాలుగా అనకాపల్లి బెల్లం మార్కెట్ లో బెల్లం ఎగుమతులు క్షీణించడంతో జిల్లాలో విరివిగా బెల్లం తయారు చేసే కొన్ని ప్రాంతాల చెరుకు రైతులు సాగుకు దూరమవుతున్నాను. వ్యవసాయాన్ని వదిలి యువకులు తక్కువ వేతనాలైనా ఫార్మసిటీ కంపెనీలకు వెళ్లవలసిన గత్యంతరం ఏర్పడింది. గత ప్రస్తుత ప్రభుత్వాలు చెరుకు రైతులకు హామీలు ఇచ్చాయి తప్ప అవసరాలు తీర్చలేకపోయాయి. ప్రభుత్వాలు అందిస్తున్న అరకొర భరోసాలతో సేద్యం సాధ్యం కాదని రైతులు అంటున్నారు.

మొక్క దశలో ఉన్న చెరకు తోట

బహుమతులు, సర్టిఫికెట్లు చూపుతున్న విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ల ప్రదానం

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక గ్రంథాలయంలో 33 రోజులు పాటు జరిగిన వేసవి శిక్షణ శిబిరం పాల్గొన్న విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించగా, ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కె.కాలనీ ఎంపిపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, జి శ్రీరామ్మూర్తి, రమాదేవి, జెవి. పద్మావతి, భార్గవ్, బిసి వెల్ఫేర్ కంప్యూటర్ మాస్టర్, చోడవరం గ్రంథాలయం అధికారి జి. తిరుమల కుమారి పాల్గొన్నారు.

జగన్ అవినీతిపై కేంద్రం విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి- అనకాపల్లి

జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం చూస్తుంటే జగన్ రెడ్డి పతనం ఖాయమన్నారు. 2019 నాటికి రాష్ట్ర అప్పులు రెండు లక్షల 60 వేల కోట్లు ఉండగా జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీన్ని పది లక్షల కోట్లకు తీసుకువెళ్లారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వద్ద అన్ని రకాల సమాచారం ఉంటుందని, ఈ నేపథ్యంలో కేంద్ర నిధులు దారి మళ్లించినట్లుగా అర్థమవుతుందని తెలిపారు. ఆర కొర సంక్షేమం ఇచ్చి చెత్త పన్ను, ప్రతి సంవత్సరం 15శాతం ఆస్తి విలువ ఆధారిత పన్ను, 9సార్లు కరెంటు పన్ను, మూడుసార్లు ఆర్టీసీ చార్జీలు, పెట్రోలు డీజిల్ ధరలు పెంచడం వల్ల నిత్యవసర వస్తువులు పెరుగుదల ప్రజలపై పన్నుల భారం వేసి ముక్కిపిండి వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు గొంతిన శ్రీనివాసరావు, బొడ్డేడ జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోతుల నుండి రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి- మునగపాక రూరల్

కోతుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఎం నాయకులు వివి శ్రీనివాసరావు, ఆళ్ల మహేశ్వరరావు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రకాష్‌రావుకు స్పందన ద్వారా వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని తోటాడ, గవర్ల అనకాపల్లి గ్రామాల పరిసరాలలో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఏజెన్సీ వాతావరణాన్ని తలపిస్తున్నాయని తెలిపారు. రైతు కమతాల్లో జామీ, బొప్పాయి, మామిడి అరటి, కొబ్బరి వంటి పల వృక్షాలను నాశనం చేసి రైతులకు తీవ్ర నష్టాన్ని కలుగ చేస్తున్నాయని పేర్కొన్నారు. పొలాల్లో రైతులను, మహిళలను గాయపరిచి బెదిరిస్తున్నాయని, కావున ఈ కోతుల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

ఎంపిడిఒకు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

ఎంపిడిఒగా నరసింహారావు బాధ్యతల సేకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కెవి నరసింహారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఈవోపీఆర్డి ధర్మారావు, సూపరింటెండెంట్ సాయి సుధ, మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో పని చేస్తామన్నారు. ఆయనను అభినందించిన వారిలో తుమ్మపాల ఈవో శ్రీనివాసరావు, ఈశ్వరరావు, శ్రీను తదితరులున్నారు.

పర్యాటక కేంద్ర ప్రతిపాదిత స్థలం పరిశీలన

సముద్ర తీరంలో స్థలాన్ని పరిశీలిస్తున్న జెసి జాహ్నవి

ప్రజాశక్తి-అచ్యుతాపురం

పూడిమడక సముద్ర తీరంలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చేసిన ప్రతిపాదన స్థలాన్ని సోమవారం అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరిశీలించారు. సర్వే నెంబరు 85లో స్థలాన్ని పర్యాటక కేంద్రం ఏర్పాటుకు గతంలో ప్రతిపాదన చేశారు. ఈ మేరకు ఆ స్థలాన్ని పరిశీలించడానికి ఆమె రెవెన్యూ సిబ్బందితో కలిసి తీరంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ మాట్లాడుతూ పూడిమడక సర్వే నెంబరు 85లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన స్థలం అనుకూలం కాదని జెసికి తెలిపారు. సముద్రం పొంగినప్పుడు పర్యాటక కేంద్రానికి ప్రతిపాదించిన స్థలం ముంపునకు గురవుతుందని ఆయన పేర్కొన్నారు. అనేక గ్రామాల్లో పడిన వర్షం నీరు ఈ కొత్త ఏరు ద్వారా సముద్రంలో అదే ప్రదేశంలో పొంగి ప్రవహిస్తుందని, అక్కడే సముద్రంలో కలుస్తుందని ఆయన తెలిపారు. ఆమె వెంట మండల తహశీల్దారు వై శ్రీనివాసరావు, ఆర్ఐ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి శశిధర్ తదితరులు ఉన్నారు.

స్పందన అర్జీల పరిష్కారానికి చర్యలు

బాధితుల సమస్యలు వింటున్న ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జెసి జాహ్నవి కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై 129 వచ్చాయి. జెసి జాహ్నవితో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ అర్జీదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. జిల్లాస్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో.....

జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ తగాదాలకు చెందిన 34 దరఖాస్తులు ఎస్పీ మురళీకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా అర్జీదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. చట్టపరిధిలో అర్జీలను పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విజయభాస్కర్, ఎస్బిఐ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా చేస్తున్న గృహ నిర్మాణ పనులు నిలిపివేయాలని వినతి

అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలం ఎం జగన్నాథపురం గ్రామంలో సర్వే నెంబరు 70లో అక్రమంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాన్ని నిలిపివేయాలని సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ కెఎస్ ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ పి చెన్నయ్య నాయుడు, మాజీ ఎంపీటీసీ పిలా కాసుబాబు, బుది రెడ్డి కాసుబాబు,సేనాపతి సాయి వంశీ, గౌతు రాంబాబు, బోండా అయ్యప్ప ఉన్నారు.

డిఆర్ఒకు సమస్యను వివరిస్తున్న జగన్నాథపురం గ్రామ నాయకులు

మాట్లాడుతున్న రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మోహన్‌రావు

రైతు కూలీ సంఘం మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చోడవరం

ఈనెల 18వ తేదీన అనకాపల్లిలోని, రోటరీ కళ్యాణ మండపంలో జరగబోయే రైతుకూలీసంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు కోరారు. ఇందుకోసం చోడవరం మండలాలతో పాటు ఇతర మండలాల్లోనూ ప్రచారం చేపడుతున్నామని తెలిపారు. ప్రచార కార్యక్రమాల్లో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పైలా. రమేష్, గొర్లి. రాజు, కొమార వెంకటరమణ, వేచలపు. ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : రైతు కూలీల మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్‌రావు ఆదివారం రాత్రి మండలంలోని చౌడువాడ గ్రామంలో పాల కేంద్రం వద్ద రైతులకు విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కూలీల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, దళితులు గిరిజన సమసయలపై ఈ మహాసభలు చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చౌడువాడ పాల సొసైటీ అధ్యక్షులు కుమార వెంకటరమణ, కమిటీ సభ్యులు పైలా రమేష్, వి. ముత్యాల నాయుడు, గొర్లి రాజు పాల్గొన్నారు.

యోగాతో అనారోగ్య సమస్యల నివారణ

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని హరిద్వార్ భారత్ పతాంజలి యోగ పీఠం అఖిలభారత ఉపాధ్యక్షులు స్వామి రిత్ దేవ్జి అన్నారు. స్థానిక జార్జి క్లబ్లో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దొరమ్మ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా కేంద్రంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే ఇంటర్నేషనల్ యోగాడే యోగా ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో చినబాబు, మాదేటి జనార్దన్(జగన్), బుద్ధ రమేష్, నాగులపల్లి, మంగయ్య, పెంటకోట సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : రచయిత్రి రాయవరపు సరస్వతి రచించిన పుస్తకాలను ఆమె భర్త విశ్రాంతి వీఆర్వో కన్నమనాయుడు వాకర్స్ క్లబ్ సభ్యులకు సోమవారం అందజేశారు. ఆమె రచనలతో పాటు విజ్ఞాన, వినోదపరమైన పుస్తకాలను కూడా క్లబ్‌లో గ్రంథాలయం నిరవహణకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు గుడివాడ అప్పారావు, సమన్వయ కర్త టి.వి.రమణ, కార్యవర్గ సభ్యులు ఉప్పల శ్రీను, కాకి రామకృష్ణ, రెడ్డిపల్లి అప్పలరాజు, బొడిగ శ్రీను, చింతల శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

తహశీల్దారును కలిసిన ఆర్ఆర్.నాయుడు

ప్రజాశక్తి- పరవాడ : నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతులు చేపట్టిన పి కనకారావును సోమవారం రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆర్ఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సన్మానించారు. మండలంలో భూకబ్జాలు ఎక్కువగా జరిగాయని, గత తహసీల్దార్ విప్రకాశరావుకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని, రానున్న రోజుల్లో మండలంలో భూకబ్జాలు ఎక్కడ జరిగినా చర్యలు తీసుకోవాలని కోరారు. భూకబ్జాలు ఎక్కడ జరిగినా తమ దృష్టికి తీసుకొస్తే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ చెప్పారు.

తహశీల్దారును సాలువతో సత్కరిస్తున్న నాయుడు

డివైడర్‌ను ఢీకొని హోంగార్డు దుర్మరణం

విధి నిర్వహణలో ప్రమాదం

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి -సబ్బవరం రోడ్డులో కాపుశెట్టివానిపాలెం జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న హోంగార్డు దుర్మరణం చెందారు. రూరల్ ఎస్సై నరసింగరావు కథనం ప్రకారం... కె.కోటపాడు మండలం చంద్రయ్యపేట గ్రామానికి చెందిన హోంగార్డు కుమారస్వామి సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్నారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా, ఆ మృతదేహాన్ని కుమారస్వామి ఎన్టీఆర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. కుమారస్వామి తిరిగి సబ్బవరం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి డివైడర్‌ను కొట్టడంతో తలకు బలమైన గాయం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నర్సింగరావు తెలిపారు. మృతుడు కుమారస్వామికి మృతుడికి భార్య హైమ, కుమారులు పునీత్(4), మోక్షిత్(3) ఉన్నారు.

హోంగార్డు కుమారస్వామి మృతదేహం,

అంతిమ వీడ్కోలు పలుకుతున్న సబ్బవరం పోలీసులు

కుమార స్వామికి ఘనంగా అంతిమ వీడ్కోలు

సబ్బవరం : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు కుమారస్వామికి ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. స్థానిక పోలీసులు కుమార స్వామి పార్థివ దేహాన్ని స్వగ్రామం చంద్రంపేట అప్పగించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయింది పోలీస్ అమర వీరులకు జోహార్ అంటూ నినాదాలు చేశారు. కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ, పి.రంగనాథం తెలిపారు.

భూ ఆక్రమణలపై తహశీల్దారు నిర్లక్ష్యం

- ఫిర్యాదు చేసిన వారిపై ఎదురుదాడి సరికాదు
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి- దేవరాపల్లి

మండలంలోని రెవెన్యూ సమస్యలు రోజు రోజుకీ తీవ్రమతున్నాయని, భూ ఆక్రమణలు పెరిగాయని, వాటిపై తహశీల్దారు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెరువులన్నీ ఆక్రమణకు గురయ్యాయని, దీంతో ఉపాధి హామీ కూలీలకు పనులు దొరకడం లేదని కొద్ది రోజులు క్రితం ఓ రైతు నాయకుడు కూలీలతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో విన్నవిస్తే..., దీనిపై తహశీల్దార్ అసహనంతో ఊగిపోయి 'నన్ను పెట్రోలు పోసి కాల్చేయండి. లేదంటే కుర్చీలో కూర్చొని మీరే ఉద్యోగం చేసుకోండి, వెళ్ళిపోతాను' అంటూ ఎదురు దాడికి దిగడంతో సదరు రైతు నాయకుడు ఏమీ మాట్లాడలేని స్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇది ఒక్కటే కాదని తహశీల్దార్ కార్యాలయంలో ఏ సమస్య చేప్పుకుందామన్నా సరైన సమాధానం చేప్పేవారు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ పెద్దలకు తహశీల్దార్ బంధువు కావడంతో ఇటువంటి నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారన్నారు. గతంలో ఉన్న తహశీల్దార్ రమేష్ బాబు ప్రభుత్వ భూములను గుర్తించి బోర్డులు పెడితే, కబ్జాదారులు ఆ బోర్డులను తొలగించి అడ్డగోలుగా చదును చేస్తున్నా ప్రస్తుత తహశీల్దార్, పట్టించుకోవడం లేదని విమర్శించారు. భూ ఆక్రమణలను అడ్డుకోవలసిన తహశీల్దార్ అధికార పార్టీ కార్యకర్తగా వ్యహరిస్తున్నారని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే భూ కబ్జాలను అడ్డుకోవాలని, ప్రభుత్వ భూములు కాపాడాలని వెంకన్న డిమాండ్ చేశారు.

స్తంభం ఒరిగిపోయి వేలాడుతున్న విద్యుత్ వైరు

రోడ్డుపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండలంలోని అయితంపూడి గ్రామం నుండి మొదమాంబ అమ్మవారి పాదాల వరకు ఆరు విద్యుత్ స్తంభాలు కరెంటు వైర్లు రోడ్డుపై సుమారు ఐదు, ఆరు నెలల నుంచి వేలాడుతున్నాయి. గతం నుండి ఈ స్తంభాలకు విద్యుత్ లైట్లు ఉండడంతో మెయిన్ రోడ్ నుండి గ్రామంలోకి వెళ్లేవారికి ఎంతగానో ఉపయోగంగా ఉండేది. స్తంభాల వాలిపోయే విద్యుత్ వైర్లు వేలాడుతుండడంతో విద్యుత్ వైర్లకు సరఫరా నిలిపివేశారు. దీంతో గ్రామస్తులు విద్యుత్ లైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. విద్యుత్ వైర్లను సరిచేసి గ్రామస్తులకు ఉపయోగకరంగా లైట్లు వేయాలని వైసిపి నాయకుడు ముచ్చకర్ల వెంకట్రావు అధికారులను కోరుతున్నారు.

ప్యాకేజీలపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదు

మంత్రి అమర్‌నాథ్‌పై మాజీ ఎమ్మెల్యే పీలా విమర్శలు

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు ప్యాకేజీలపై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదని మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గడిచిన నాలుగు ఏళ్లలో వైసిపి రైతులకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల కన్నీళ్లు మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గ్రోయిన్లు, ఆనకట్టలు, డ్యాంలు మరమ్మతులు చేయకుంటే టిడిపి తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఒక పక్క డ్యాంలో, గ్రోయిన్లలో నీళ్ళు ఉండకపోతే పంటలు ఎలా పండుతాయని, రైతులు ఎలా సుభిక్షంగా ఉంటారని ప్రశ్నించారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర ప్రజలపై కక్షతో జగన్ మోహన్ రెడ్డి సుజల స్రవంతి ప్రాజెక్టును అడ్డుకుంటే, మంత్రి గుడివాడ అమర్నాథ్ కాలువలు పూడిక తీయక రైతుల జీవితాలలో మట్టికొడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి బాబీ, పొలరపు త్రినాథ్, వేగి గోపీకృష్ణ, ఓమ్మి సత్యనారాయణ, ఆకుల నానాజీ, చదరం శివ అప్పారావు, పెంటకోట తాతరావు,భాను చంద్ర అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న సర్పంచ్

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీల పరిధిలో హనుమాన్ నగర్, సమ్మంగిపాలెం , జాలారిపేట, మంగప్పగారిఊరు, కోరంగిపాలెం పంచ గ్రామాలు ఆధ్వర్యంలో నిర్వహించిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిక్కవానిపాలెం గ్రామ సర్పంచ్ చేపల మసేను, మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వార్డ్ మెంబర్ ఒలిశెట్టి పోల్లమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న సర్పంచ్ సుజాత, ముత్యాలు దంపతులు

ఎర్రవరంలో సమగ్ర భూ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మండలంలోని ఎర్రవరం గ్రామంలో సోమవారం సమగ్ర భూముల రీ సర్వే కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మి రాము ప్రారంభించారు. ముందుగా భూమి పూజ చేసి భూ గ్రామ రెవెన్యూ పటాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లాటి బాబురావు, ఎల్ఐసి రాము, శిరసపలి సత్యనారాయణ, సిరసపల్లి రవి ప్రసాద్, విఆర్ఓ గౌరి, సర్వేయార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రహదారి విస్తరణ న్యాయబద్ధంగా చేయాలి

- ఆటోయూనియన్ ఆధ్వర్యాన ర్యాలీ, మానవహారం- పలువురు సంఘీభావం

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట మెయిన్ రోడ్డులో రహదారి విస్తరణ పనులు న్యాయబద్ధంగా చేయాలని, ఒక్కో చోట ఒక్కోలా మార్కింగ్ చేయడం సరికాదని కొత్తకోట శ్రీశాంతి ఆటో యూనియన్ సభ్యులతో పాటు సిపిఎం, అంబేద్కర్ యూత్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో భారీ ర్యాలీ చేశారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమానికి పలువురు అఖిల పక్ష నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామస్తులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, ఎంపిటిసి పూడి దేవ, వైసిపి మండల ఉపాధ్యక్షుడు శీలం శంకర్రావు, శివాలయ కమిటీ చైర్మన్ గుమ్ముడు దొరబాబు మాట్లాడుతూ, నర్సీపట్నం నుంచి భీమునిపట్నం వరకూ ప్రధాన రహదారిలో 15 ఏళ్ల క్రితమే రహదారి విస్తరణ జరిగిందన్నారు. అప్పట్లో కొన్ని కారణాలతో కొత్తకోట గ్రామంలో ఆ పనులు నిలిచి పోయాన్నారు. అప్పటి నుంచి రహదారిలో రెండు వాహనాలు తప్పుకోలేని ఇరుకు రోడ్డుగా ఉందని తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తితోందన్నారు. ఈ దృష్యా ప్రస్తుతం చేపట్టే రహదారి విస్తరణ పారదర్శకంగా ఉండాలని, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా చేయాలని తాము ఇదివరకే అధికారులను కోరామన్నారు. మూడు రోజులలో పంచాయతీ తీర్మానం చేయించి పనులు సజావుగా సాగేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. సర్వేలో కొన్నిచోట్ల ఎక్కువ, తక్కువగా మార్కింగ్ చేయడం పై ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. రహదారి మధ్య నుంచి ఇరు పక్కల సరిసమానంగా మార్కింగ్ చేయిస్తామని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వ్యాపారాలు చేసినవారు ఇప్పటికైనా స్వచ్ఛందంగా తొలగిపోవాలని ఎమ్మెల్యే సూచించారన్నారు. త్వరలోనే ఆ విధంగా మార్కింగ్ చేయిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. మంగళవారం నుంచి దశల వారీగా శాంతియుత



నిరసన తెలుపుతున్న నాయకులు

ఆందోళన చేస్తామని ఆటో యూనియన్ అధ్యక్షులు బుల్లిబాబు స్పష్టం చేసారు. ఆందోళన కు తమ మద్దతు ఉంటుందని సిపిఎం నాయకులు గోవిందరావు, కెవిపిఎస్ సహాయ కార్యదర్శి పి అర్జునరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.శేఖర్, నాగు, యు.సత్తిబాబు, నాయుడు, అప్పారావు, అంబేద్కర్ యూత్ సభ్యులు మల్లేటి రాజా, కె. ప్రసాద్, గ్రామ యూత్ సభ్యులు బి.వెంకట్, ఎస్ రాజేష్, టి.రవి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

పథకాలపై ఎమ్మెల్యే ఆరా

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని పెదదొడ్డిగల్లు గ్రామ శివారు సీతంపాలెంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాల్గొన్నారు. గ్రామంలో పర్యటించి సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజల ముంగిటికే సేవలందించాలన్న లక్ష్యంతో సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, సర్పంచ్ విజయలక్ష్మి కుమారి, నాయకులు పాపారావు, శీరం నరసింహమూర్తి, నానాజీ, ఈశ్వరరావు, తాతారావు, భార్గవ్, అప్పలరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్యదర్శి

రీ సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి -చీడికాడ :జగనన్న భూ హక్కు సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి గోపి కోరారు. చీడికాడ మండలంలో జి కొత్తపల్లి సచివాలయం లో జగనన్న భూ హక్కు రీ సర్వేపై గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గోపి మాట్లాడుతూ, ఇప్పటికే సచివాలయం పరిధిలో పెదగోగాడ, చినగోగాడ గ్రామాల్లో భూ రీ సర్వే పూర్తయిందన్నారు. త్వరలో చినగోగాడలో గహ సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. సర్వేకు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సత్యం నాయుడు, ఎంపీటీసీ కొల్లి దేవి నారాయణమూర్తి, వైసీపీ నాయకులు కొల్లి శ్రీనివాసరావు, వెంకట్రావు, మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

మొబైల్ అన్న క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద సోమవారం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మొబైల్ అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ,అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేద ప్రజల ఆకలి తీర్చడమే తెలుగుదేశం లక్ష్యం అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్న క్యాంటీన్లను మూసివేసి తాత్కాలిక ఆనందం పొందుతున్నాడని పేదోడి నోటి దగ్గర ముద్దనూరు లాక్కున్న ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చిన అన్నా క్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రారంభి స్తామన్నారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్నో సంస్కరణలు తెచ్చారని కొనియాడారు. అన్ని వ్యవస్థలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వకుండా నాలుగు సంవత్సరాలు గా తాత్సారం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, శ్రీకాంత్, జెడ్పీటీసీ సుకల రమణమ్మ, కొరుప్రోలు శ్రీను, అప్పలరాజు పాల్గొన్నారు.

ఆహారాన్ని అందిస్తున్న అయన్న

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో సీతారామరాజు, ఈపిఆర్డి వెంకటనారాయణ సూచించారు. మండలంలోని పెదదొడ్డిగల్లు, పెదబోదిగల్లం గ్రామాల్లో సోమవారం సంపద తయారీ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల నిర్వహణపై ఆరా తీశారు. పక్కాగా కేంద్రాల నిర్వహణ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికు సూచించారు. గ్రామంలో తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించి, సంపద సృష్టించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో అవస్థలు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల వ్యాప్తంగా గడిచిన నాలుగు రోజుల నుండి అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అసలే ఎండలు ఆపై ఉక్కపోత విద్యుత్ కోతలతో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ కోతలు విధించడంతో ప్రజలు ఉక్క పోతతో అల్లాడిపోతున్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విద్యుత్ సౌకర్యం లేక రోగులు సిబ్బంది అవస్థలు పడ్డారు. వృద్ధులు, చిన్నారులు, చిరు వ్యాపారులు, కార్యాలయ ఉద్యోగులు, రైతులు, ఇలా అన్ని వర్గాలకు ప్రజలు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి. సమయం సందర్భం లేకుండా విద్యుత్ కోతలు విధించడంతో గృహోపకరణాలు సక్రమంగా పనిచేయక పోవడం తో తాగునీటికి సైతం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి విద్యుత్తు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సెల్ ఫోన్ వెలుతురులో ఓ పి చూస్తున్న సిబ్బంది

మాట్లాడుతున్న ఈఓపిఆర్డి వెంకటనారాయణ

తాగునీటి ఎద్దడి లేకుండా దృష్టి

ప్రజాశక్తి -నక్కపల్లి:వేసవికాలం దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఈఓపిఆర్డి వెంకటనారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలకు ప్రతిరోజు కుళాయిల ద్వారా సక్రమంగా తాగునీటి సరఫరా అయ్యేవిధంగా చూడాలన్నారు. మరమ్మతులు గుర్తైన చేతి బోర్లు గుర్తించి వెంటనే రిపేరు పనులు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వారాహి యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గొలుగొండ:ఈ నెల 14 నుంచి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నిర్వహించే వారాహి యాత్రను జయప్రదం చేయాలని అరకు పార్లమెంట్ ఇంచార్జ్, నర్సీపట్నం వారాహి యాత్ర సమన్వయకర్త వంపూరి గంగులయ్య పిలుపునిచ్చారు. సోమవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో గొలుగొండలో వారాహి రథయాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ, వారాహి యాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, సలాదుల ప్రసాద్, ఎస్సీ సెల్ చిరంజీవి, నారాయణరావు పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి 50 పడకల ఆసుపత్రి వద్ద మంచినీటి బోర్ వెల్ ఏర్పాటుకు సోమవారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఆసుపత్రిలో నీటి సదుపాయం పూర్తిస్థాయిలో లేక పోవడంతో రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మండల పరిషత్ నిధుల నుండి మంచినీటి బోర్ వెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, సర్పంచ్ జయ రత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు, ఎంపీడీవో సీతారామరాజు, ఇఓపిఆర్డి వెంకటనారాయణ, ఆసుపత్రి సూపరింటెండ్ జనార్ధన్, వైసిపి నాయకులు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు ,


బోర్ వెల్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జాతీయ రహదారిపై

విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నక్కపల్లి:జాతీయ రహదారిపై నక్కపల్లి నుండి పాయకరావుపేట వరకూ గ్రామాల కూడలిలో (ప్రధాన జంక్షన్ల) వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పాయకరావుపేట నుండి ఎలమంచిలి వరకు ఉన్న జాతీయ రహదారి ప్రాంతాన్ని ప్రభుత్వం ఇప్పటికే యాక్సిడెంట్ జోన్‌గా గుర్తించిందని, రాత్రి సమయంలో జాతీయ రహదారిపై గ్రామాల కూడలిలో (జంక్షన్)లో విద్యుత్ లైట్లు లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు దాటేందుకు వాహనదారులు, పాదచారులు తీవ్ర భయందోళన చెందుతున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్పందించి గ్రామాలు కూడలిలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నక్కపల్లి జాతీయ రహదారిపై ఉపమాక ఆర్చి జంక్షన్, కాంప్లెక్స్ జంక్షన్ ల వద్ద ఉదయం, సాయింత్రం సమయంలో ట్రాఫిక్‌ను నియంత్రిం చేందుకు పోలీసులను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం, సాయింత్రం సమయాల్లో విద్యార్థులు రోడ్డు జంక్షన్ వద్ద రోడ్డు దాటేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.

అంగన్వాడి కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని పెదదొడ్డిగల్లు శివారు సీతంపాలెంలో అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ సోమవారం తనిఖీ చేసారు. చిన్నారులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని గర్భిణీలకు, బాలింతలకు సకాలంలో అందించాలన్నారు. సమయ పాలన తప్పని సరిగా పాటించాలని సూచించారు.

15న అప్పికొండమ్మ జాతర

ప్రజాశక్తి -గొలుగొండ:మండలంలోని కృష్ణదేవిపేట కనకదుర్గమ్మ ఆలయం వద్ద గ్రామ దేవత అప్పికొండమ్మ పండుగ ఈ నెల 15న నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ లగుడు మురళీ తెలిపారు.

వైభవంగా రామాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కోటవురట్ల:బోడపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయాన్ని మంత్రి బూడి ముత్యాలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఘనంగా ప్రారంభించారు.జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర ఆలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, స్థానిక సర్పంచ్ ఎరుకునాయుడు, మాజీ ఎంపీపీ కిల్లాడ సాయి, మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు సత్యనారాయణ, వైసిపి నాయకులు రాజగోపాల్ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంలో నాణ్యత ఏది?

ఆందోళనలో వాహనదారులు

ప్రజాశక్తి- కోటవురట్ల:మండలంలో తంగేడు కాటా వద్ద నిర్మించిన వంతెన నిర్మాణ పనుల లోపం కారణంగా వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కాలంలో రూ.1.30 కోట్లతో నిర్మించిన ఈ వంతెన పనులు పూర్తి కావడంతో ప్రస్తుతం అందుబాటు లోకి వచ్చింది. నిర్మించిన వంతెన పై ఖాళు రోడ్డు మధ్యలో ఇనప చువ్వలు దర్శనమిస్తున్నాయి.



బయటకు వస్తున్న ఇనుపచువ్వ

దీంతో, వాహన దారులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయం లోనైనా వాహనాల టైర్లకు గుచ్చుకొని ఇబ్బందులు పాలయ్యే అవకాశం ఉందని ప్రధానంగా రాత్రి సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు గుర్తించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు-జగనన్న విద్యా దీవెన కిట్లు పంపిణీ

మాట్లాడుతున్న బూడి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ జగనన్న విద్యా కానుక నాలుగో విడత పంపిణీలో భాగంగా నాతవరం మండలం నాతవరంలోని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా నాడునేడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్య వ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మకమైన మార్పులకు విద్య దీవెన, వసతి దీవెన , అమ్మ ఒడి, నాడు - నేడు, గోరు ముద్ద, వంటి పథకాలను అందిస్తూ కార్పొరేట్ విద్యా వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను రూపొందిస్తున్నామన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు మంత్రి అమర్నాథ్, శాసన సభ్యులు ఉమ శంకర గణేష్, జిల్లా కలెక్టర్‌లతో కలిసి విద్యార్ధులకు జగనన్న విద్యా దీవెన కిట్లను పంపిణి చేశారు. మండలంలో 1.65 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు.

మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పలు పథకాలను ప్రవేశపెట్టి చదువుకి అధిక ప్రాముఖ్యత ఇచ్చారన్నారు.

జిల్లా కలెక్టర్ రవిపటాన్ శెట్టి మాట్లాడుతూ, రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక వైద్య కేంద్రాలు సమకూర్చి గ్రామాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు.జిల్లాలో జగనన్న విద్యా కానుకతో 1,23, 971 విద్యార్థులు, నాతవరం మండలంలోని 4696 మంది లబ్ధి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అమృత కుమార్, ఎంపీపీ సాగిరి లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీలు సునీల్, గోపి పాల్గొన్నారు.

మునగపాక రూరల్

మండలంలోని మూలపేట గ్రామంలో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా కానుక కిట్లలో భాగంగా ప్రతి విద్యార్థికి మూడు జతల బట్టలు, షూ, రెండు జతల సాక్షులు, బెల్ట్, 12 బుక్స్, రాగి జావ తాగేందుకు ఒక గ్లాసు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నర్సింగరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, వార్డు మెంబర్లు ఎల్లపు హైమావతి, మొల్లేటి గోవిందరావు, కాంగ్రెస్ వరలక్ష్మి, శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు భీశెట్టి అప్పారావు, కాంగ్రెస్ సాంబశివ, ఆడారి ఉమా రామలింగేశ్వరరావు, మొల్లేటి సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో మండలంలో పంపిణీ ..

బుచ్చెయ్యపేట : జగనన్న విద్యా కానుక కిట్లు 5075 మంది పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం బుచ్చయ్యపేట మండలంలో ప్రాథమిక పాఠశాలలు 49, ప్రాథమికోన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 8, కెజిబివి 1 మొత్తం 63 ప్రభుత్వ పాఠశాలలు పున:ప్రారంభమైనట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు అందించడం చెప్పారు.

ఆరిలోవ :10వ వార్డు పరిధి తోటగరువు, ఎస్ఐజి నగర్, ఇందిరానగర్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యాకానుక కిట్లను ఎపి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మీ అందజేసారు. కార్యక్రమంలో వార్డు వైసిపి అధ్యక్షులు పతివాడ కనకరాజు, కెఆర్‌వి ప్రసాద్, పి.శ్రీహరి, సాయి, తోటగరువు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.విశ్వనాధం, రామక్రిష్ణ, పాఠశాల చైర్మన్ ఎం.శ్రావణి, రాజు పాల్గొన్నారు.

తాగునీటికి అవస్థలు

-పైపులైన్ ధ్వంసంతో నీటి సరఫరా బంద్
- క్వారీల తవ్వకాలతో భూగర్భ జలాలు కలుషితం
-పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి -రోలుగుంట:రోడ్డు విస్తరణలో భాగంగా రోలుగుంట విశాఖ పాల కేంద్రం వద్ద కల్వర్టును జెబిసితో తొలగించారు. ఈ క్రమంలో తాగునీటి పైపులైన్ ధ్వంసం అయ్యింది. దీంతో పలు గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచి పోయింది. తక్షణమే పైపులు మరమ్మతులు చేయించాలని స్థానికులు ఎంతగా మొత్తుకుంటున్నా అధికార యంత్రాంగం పట్టించుకోలేదు. కనీసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని చెబుతున్నా ఫలితం లేదు. రోలుగుంట మండలం జానకిరాంపురం వద్ద వరాహనది నుంచి ఎనిమిది కిలో మీటర్ల మేర పైపులైన్ ఆధారంగా ట్యాంక్ నిర్మాణం చేపట్టారు.

అడుగంటిన బావి

పైపులైన్ ధ్వంసం కావడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు నీటి సరఫరా ఆగింది. ఈ విషయమై గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు పట్టించుకోలేదు. రోలుగుంటతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన నాయుడుపాలెం, నిండుగొండ, అంట్లపాలెం, రోలుగుంట, కొవ్వూరు, కిలపర్తిపాలెం, ఎస్.కొత్తూరు, మునిపెల్లి, గొల్లపేట ప్రాంతాల్లోని 18వేల మంది ఇబ్బంది పడాల్సి వస్తోంది. రూ.3.5 కోట్లతో రక్షిత మంచినీటి కోసం భారీ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ఇదిలా ఉండగా నల్లరాయి క్వారీల తవ్వకాలతో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి.ఫ్లోరైడ్ గ్రామాల్ని ఆనుకొని ఇక్కడ 30 నల్లరాయి క్వారీలు ఉన్నాయి. దీంతో ఇక్కడి భూగర్భ జలాలన్నీ కలుషితమైపోయాయి. రోలుగుంట కేంద్రానికి కొండపై ఉన్న బావి ఎప్పుడూ నిండుగానే ఉండేది. ఇటీవల ఇక్కడి పైపులైన్ తెగి పోవడంతో స్థానికులు ఇక్కడి బావి నుంచి నీరు తెచ్చు కునేవారు. ఇప్పుడు ఆ నీరు కూడా అడుగంటి పోవడంతో వ్యవసాయ, చేతి బోర్లపైనే ఆధారపడాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. వాస్తవానికి క్వారీ నిర్వాహకులు అక్కడి కష్టాల్ని తీర్చాల్సి ఉంటుంది. సీఎస్సార్ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వాల్సి ఉన్నా నిర్వాహకులు పట్టించుకోలేదు.

క్వారీతోనే ముప్పు...

క్వారీలతో మాకు ముప్పు తప్పడం లేదు. నీరు అందుబాటులో లేనప్పుడు కనీసం తమకు వాటర్ ట్యాంకుల ద్వారా అయినా నీటి సరఫరా చేయాలి. అధికారులు పట్టించుకోలేదు. దీంతో, తమకు ప్రైవేట్ వాటర్ ప్లాంట్లే దిక్కయ్యాయి. రోజూ నీళ్ల కొనుగోలు చేసుకోవాలంటే డబ్బులు ఉండాలి.

సమస్యను పరిష్కరించాలి

తప్పు చేసిన వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోరంటూ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత

స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్ర

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ జాయింట్ సెక్రటరీ రూపామిశ్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె ఆర్‌కె.బీచ్ రోడ్డు, హనుమంతవాక నుంచి సింహాచలం వరకు బిఆర్‌టిఎస్ రోడ్డును జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిఆర్‌టిఎస్ రోడ్డు పక్క మార్జిన్లలో వ్యర్థాలు లేకుండా చూడాలని, మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగర పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా ఎప్పటి చెత్తను అప్పుడే యార్డులకు తరలించాలని, ప్రతి ఇంటి నుంచి తడి- పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని, సేంద్రీయ ఎరువును ప్రోత్సహించాలని, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన పెంపొందించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం చేపట్టాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బీచ్‌లోని సందర్శకులు, పర్యాటకులు వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాల వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేసే విధంగా చూడాలన్నారు. వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు తప్పని సరిగా 2 బిన్లు ఉంచాలన్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎస్ఎస్.వర్మ, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్‌కుమార్, డిసిపి పద్మజ, జెడ్‌పి.మల్లయ్య పాల్గొన్నారు.

డయల్ యువర్ మేయర్‌కు 15 వినతులు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : "డయల్ యువర్ మేయర్"కు 15, "స్పందన"కు 88 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో ఇంజినీరింగ్‌కు 7, టౌన్ ప్లానింగ్‌కు 5, డిసి(రెవెన్యూ), పబ్లిక్ హెల్త్, యుసిడి విభాగాలకు చెరొకటి చొప్పున వచ్చాయని తెలిపారు. "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 11, మూడవ జోన్‌కు 10, నాలుగో జోన్‌కు 6, ఐదవ జోన్‌కు 10, ఆరో జోనుకు 26, ఏడవ జోన్‌కు 3, ఎనిమిదవ జోన్‌కు 3, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 19 ఫిర్యాదులు వచ్చినట్లు పేర్కొన్నారు. వీటిలో పరిపాలన, అకౌంట్స్‌కు 4, రెవెన్యూకు 4, పబ్లిక్ హెల్త్‌కు 6, టౌన్ ప్లానింగ్‌కు 42, ఇంజినీరింగ్‌కు 27, యుసిడికి 5 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి మూడు రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.